

పలుచోట్ల బాణసంచా యూనిట్ల తనిఖీ



మున్సిపల్ కాలనీలో ఆర్డిఒ తనిఖీ

ప్రజాశక్తి - అమలాపురం

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కాలనీ, పేరూరు ప్రాంతాల్లో ఉన్న బాణసంచా తయారీ యూనిట్లు, నిల్వ కేంద్రాలపై ఆర్డిఒ కె.మాధవి, డిఎస్‌పి ప్రసాద్, పట్టణ సిఐ వీరబాబు, తహశీల్దార్ అశోక్‌లు సంయుక్తంగా తనిఖీలు ప్రారంభించారు. లైసెన్సులు, భద్రతా ప్రమాణాలు, ముడి సరుకుల నిల్వ విధానాలు తదితర అంశాలను పరిశీలించి, నిర్దేశిత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యూనిట్ యజమానులకు సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు విఘాతం కలిగించే ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని అధికారులు హెచ్చరించారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్
- బాణసంచా కేంద్రంలో పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణసంచా కేంద్రంలో జరిగిన అగ్ని పమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో రాయవరం లక్ష్మి గణపతి బాణసంచా కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతుల కుటుంబాలను మంత్రి సుభాష్ గురువారం పరామర్శించారు.. బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించామన్నారు. బాణసంచా తయారీకి సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఈ ప్రమాదం జరగడం, ఈ ప్రమాదంలో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాణసంచా తయారీ కేంద్రం తమ శాఖ పరిధిలోనికి రాకపోనప్పటికీ మృతుల కుటుంబాలకు ఎస్‌డిఆర్ఎఫ్, ఇన్సూరెన్స్, చంద్రన్న బీమా తదితర పథకాలతో ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ కేంద్రాల యజ మానులు అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు, తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. మంత్రి సుభాష్ వెంట పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి వద్ద మృతుల కుటుంబాలకు మంత్రి సుభాష్ పరామర్శ

మృతుల కుటుంబాలకి ఎక్స్‌గ్రేషియా ప్రకటించని ప్రభుత్వం

రాయవరం బాణసంచా పేలుడు సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఇంతవరకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించలేదు. ఈ ప్రమాదంలో ఇప్పటికే 8 మంది మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తదితరులు ప్రభుత్వపరంగా మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. దీంతో మృతుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల్లో వ్యక్తులను చిన్న వయసులోనే కోల్పోవడంతో ఆ కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురయ్యాయి. ప్రభుత్వం వెంటనే మృతులకు నష్ట పరిహారం ప్రకటించాలని ప్రజా సంఘాల నాయకులు, మృతుల బంధువులు, గ్రామస్తులు కోరుతున్నారు.

హోమ్‌గార్డు కుటుంబానికి రూ.34 లక్షల సాయం

అందజేసిన పోలీసుశాఖ

ప్రజాశక్తి - అమలాపురం

ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన హోంగార్డు చెల్లుబోయిన దుర్గా ప్రసాద్ (39) కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ ఆర్థిక సాయం అందజేసింది. జిల్లా ఎస్పి రాహుల్ మీనా గురువారం పోలీస్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.34 లక్షల చెక్కును అందజేశారు. దుర్గా ప్రసాద్‌కు రావలసిన మొత్తాన్ని యాక్సిస్ బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన మంజూరు చేయించామన్నారు. మృతుడు దుర్గాప్రసాద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎవిఆర్‌పిబి.ప్రసాద్, ఎస్‌బి సిఐ పుల్లారావు, ఆర్ఐ బ్రహ్మానందం, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ టి.సుధాకర్, ఆపరేషన్ మేనేజర్ సిహెచ్.నవ్య కృష్ణ, ఆర్ఎస్ఐ త్రినాథ్‌రావు, ఎఆర్ఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ బషీర్ పాల్గొన్నారు



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పి రాహుల్ మీనా

చేనేత బకాయిల విడుదలకు డిమాండ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావలసిన సుమారు రూ.4 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆ సంఘ నాయకులు కోరారు. కపిలేశ్వరపురం మండలం అంగర గణపతి చేనేత సహకార సంఘం వద్ద గ్రామంలో ని చేనేత కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 12వ రోజు బుధవారం కొనసాగింది. సందర్భంగా చేనేత సంఘ నాయకులు శలా లోకేశ్వరరావు, చీపూరి ఏడుకొండలు, సాగా సాయి కిరణ్, తాళ్ళ గంగయ్య, అల్లక భద్రరావు, విశ్వనాధుల సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ గోడును మీడియా ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. చేనేత సంఘం రాష్ట్ర నాయకులు తమ సంఘం తరపున చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవితకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. బకాయి పేరుకుపోవడం వల్ల చేనేత కార్మికులు ఇతర ప్రాం తాలకు వలస వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 12 రోజులుగా దీక్ష చేస్తున్న తమకు రావలసిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకుండా తమను ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. దీనిపై సిఎం నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్ తదితరు లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి వల్ల చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న నేతన్నలు దిక్కు తోచని స్థితులో ఉన్నాయన్నారు. పోస్ట్ కార్డుల ద్వారా తమ ఆవేదనను ప్రభుత్వ పెద్దలకు తెలియజేయునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద ఘటన బాధాకరం

- మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు డిమాండ్



ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం రాయవరం గ్రామంలో శ్రీ గణపతి ఫైర్‌వర్క్స్ లో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కమిటీ బృందం ఆధ్వర్యంలో ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలన చేసింది. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఫైర్ వర్క్స్‌లో మొత్తం 50 మంది వర్కర్లు పనిచేస్తుండగా 35 మంది మాత్రమే ప్రమాదం జరిగిన రోజు విధులకు హాజరయ్యారని అన్నారు. భోజన విరామ సమయంలో ఈ ప్రమాదం జరగడంతో మరణాల తీవ్రత తగ్గిందని అన్నారు. ప్రమాదం జరిగినటు వంటి చోట నీటిని పుష్కలంగా నిలవచేయాలని, అగ్నిమాపక చర్యలు ముందస్తుగా ఏర్పాటు చేసుకొని ఉండాలన్నారు. వాటర్ రాకపోవడంతో నీళ్ల లేని పరిస్థితి ఈ ప్రమాదం మరింత తీవ్రతరంగా మారిందన్నారు. అందుచేత ఎక్కువమంది మరణించ డానికి ఈపరిస్థితి దారి తీసిందని ఆయన వాపోయారు. భోజనం విరామం కావడంతో మరణాల తీవ్రత తగ్గిందని ఫైర్‌వర్క్స్ ఉన్నచోట రెవెన్యూ అగ్నిమాపక దళం, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ రెగ్యులర్‌గా పర్యవేక్షణ జరపాలన్నారు.ఆ విధంగా జరిగిందా లేదా అనేది విచారణ జరపాలని, అలా జరిగి ఉండకపోతే సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫైర్ యాక్సిడెంట్ జరిగి నటువంటి ప్రాంతంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత పర్యటించారన్నారు. అయితే ఎటువంటి నష్ట పరిహారం ప్రకటించలేదన్నారు. మతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మెరుగైన వైద్యం అందించాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.5లక్షల చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే ఈ మండలంలో పలుచోట్ల ఫైర్ వర్క్స్ ఉన్నట్టు మా బృందం గమనించిందన్నారు. అధికారులు తక్షణం ఈ ఫైర్ వర్క్స్ ఉన్న ప్రాంతాలను తనిఖీ చేసి ఏర్పాట్లపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా సభ్యులు జి.దుర్గాప్రసాద్, ఎం.బలరాం, సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు కొవ్వూరు సత్తిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు సిఐటియు మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ నాయకురాలు ఎస్.కృష్ణకుమారి, ఎం.కమల, శ్రీ సత్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. రాయవరం గ్రామంలో శ్రీ గణపతి ఫైర్‌వర్క్స్ లో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో మృతురాలు పాక అరుణ కుటుంబాన్ని సిపిఎం బృందం గురువారం పరామర్శించింది.



మృతురాలు పాక అరుణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం బృందం

నేటి నుంచి బోధనేతర పనుల బహిష్కరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్ర ఫ్యాప్టో (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) పిలుపు మేరకు నేటి నుంచి బోధనేతర పనులు మరియు విద్యాశక్తి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు బహిష్కరించనున్నారు. దీని గురించి మామిడికుదురు మండల విద్యాశాఖాధికారికి ఫ్యాప్టో నాయకత్వంలో గురువారం వినతి సమర్పించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు చెల్లుబోయిన కేశవరావు, మట్టా నాగరాజు, కారుపల్లి కళ్యాణ్ బాబు, బాలం పెద్దిరాజు, కొమ్ముల వీర రాఘవరావు, తోట రాజారావు, మజీంద్రరాని హుస్సేన్, మద్దుల సత్యనారాయణ, కాగితాలపల్లి నరసింహారావు తదితర సభ్యులు పాల్గొన్నారు.



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న 'ఫ్యాప్టో'



సీజ్ చేస్తున్న అధికారులు

అనధికార స్టోన్‌క్రషర్ సీజ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గ్రామ పరిధిలో గౌతమి గోదావరి నది సమీపంలో ఎటువంటి పర్మిషన్లు పొందకుండా ఏర్పాటు చేసి అనధికారకంగా నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌ను పంచాయతీ సిబ్బంది గురువారం సీజ్ చేశారు. కొంతకాలంగా విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ పేరుతో కొనసాగుతున్న ఈ స్టోన్ క్రషర్ వల్ల చుట్టూ ఉన్న భూముల్లోకి వచ్చే దుమ్ము, ధూళి వల్ల పంటలు పాడై రైతులకు నష్టం వాటి ఎల్లడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఆర్‌డిఒ పి.శ్రీకర్‌కు వారంతా ఫిర్యాదులు అందజేశారు. దీంతో పరిస్థితిని అర్థం చేసుకుని వారి ఆదేశాల మేరకు గత నెల 29న అనధికారకంగా కొనసాగుతున్న యంత్రాలను తక్షణమే నిలుపుదల చేయాలని పంచాయతీ సిబ్బంది ప్లాంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ స్టోన్‌క్రషర్ కొనసాగడంతో గురువారం ఎంపిడిఒ ఎ.రాజు సూచనలు మేరకు మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్ తమ సిబ్బందితో కలిసి పోలీసుల సమక్షంలో క్రషర్ యూనిట్ను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీర మాత, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడికి ఖండన



అమలాపురంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - యంత్రాంగం

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై న్యాయవాది దాడికి యత్నించడాన్ని బార్ అసోసియేషన్లు చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. మాలమహానాడు నాయకులు నిరసన తెలిపారు.

అమలాపురం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా జిల్లా అమలాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల నిరసనలో భాగంగా రెండవ రోజు గురువారం జరుగుతున్న నిరసనకు ప్రముఖ న్యాయవాది ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ తమ మద్దతు తెలియజేశారు. ఎంఎల్‌సి సూర్యనారాయణ మాట్లాడుతూ ఇది ఒక న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతపల్లి అజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది డిబి.లోక్, కూచిమంచి శశిధర్ శ్రీరాం, దొమ్మేటి వెంకటేశ్వరరావు, నందెపు చిన వెంకటేశ్వరరావు, కటికదల సత్యనారాయణ, మాకిరెడ్డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయ్‌పై దాడి చేసిన సనా తన వాదిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు సిజెఐ పై జరిగిన దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి మూడో రోజైన గురువారం దీక్షలు కొనసాగించారు. న్యాయవాదులు కాశి బాబు జగ జీవన్ రామ్,రేవు శాస్త్రి,దోనిపాటి ఆంజనే యులు, పివి.చక్రవర్తి, గోనమండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రం వద్ద గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో హైస్కూల్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఐ.పోలవరం హైస్కూల్ సెంటర్ నందు దాడికి యత్నించిన రాకేష్ కిషోర్ చిత్రపటాలను ధ్వంసం చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, వారికి వినతి పత్రం అందజేసినారు. దాడికి పాల్పడిని వ్యక్తిపై దేశ బహిష్కరణ విధించాలని, అతనిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు రేవు శ్రీను, నక్కా రామకృష్ణ, వడ్డి గౌతం, రేవు యజ్ఞశ్రీ సాధనాల బాబురావు, మట్టాగగనవీరుడు, తాళ్లూరి ప్రసాద్, మోకా రవి, బీర సత్యనారాయణ, పండు చంద్రావు, పులుపుకూర తణుకులు, కొంచెం చినబాబు, సాధనాల శివ, పచ్చిమాల భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమయిన చర్యని మాల మహా నాడు నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల మాల మహానాడు జెఎసి ఆధ్వర్యంలో నల్ల నర్సింహమూర్తి స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సిజెఐ గవాయ్‌పై జరిగిన దాడి వెనుక మనువాదుల కుట్ర దాగుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గంటి శ్రీధర్ బాబు, వడ్డీ శ్యాం ప్రసాద్, అయితాబత్తుల శ్రీనుబాబు, శ్రీనివాస్, రాంజీ, రాంబాబు, ధన బాబు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరం లో కొనసాగుతున్న న్యాయవాదుల రిలే దీక్షలు



కాట్రేనికోనలో మాట్లాడుతున్న మండల మాల మహానాడు నాయకులు

ఆలయాల్లో పుష్కర పనులపై పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

రాబోయే పుష్కరాలకు మం డలంలో అన్ని గ్రామాల ఆలయాలను అభివృద్ధిలో భాగంగా నిర్దేశించిన పనుల జాబితాను అనుసరించి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్య నారాయణ, రామచంద్రపురం దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు బాలాజీ రాం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం క్షేత్రస్థాయి లో సిబ్బందితో కలిసి పరిశీలించారు. దేవస్థానాల మండల కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.శివరామకృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో బి-గ్రేడ్ చింతలూరు నూకాంబిక దేవస్థానంతో పాటు మండల పరిధి సి-గ్రేడ్ ఆలయాలుఉన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పుష్కరాలకు యాత్రికులకు అందుబాటులోకి నది పరివాహక ఆలయాలను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎఇ ఫణి, డివిజన్ దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన ఎంఎల్‌ఎ బండారు

ప్రజాశక్తి - కొత్తపేట

జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాను గురువారం అమలాపురం జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పికి శాలువాతో సత్కరించి, పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు.

వైసిపి సిఇసి సభ్యురాలికి సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

వైసిపి సిఇసి సభ్యులుగా నియమితులైన మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరిదేవి, పార్టీ యూత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన పాముల దేవి ప్రకాష్‌లను పార్టీ శ్రేణులు గురువారం మామిడికుదురులో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ వైసిపి బలోపేతం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, తులా గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జక్కంపూడికి ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు 14వ వర్ధంతి గురువారం అమలాపురంలో వైసిపి శ్రేణుల ఆధ్వర్యం లో నిర్వహించారు. వైసిపి అమలాపురం పార్లమెంటరీ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా జక్కంపూడి రామ్మోహన్ రావు సేవలను స్మరించుకున్నారు. విశ్వరూప్ తదితరులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం జక్కంపూడి రామ్మోహన్‌రావు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సి కుడుపూడిసూర్య నారాయణరావు, వైసిపి అమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర, సంసాని చంద్రశేఖర్ (నాని), గొవ్వాల రాజేష్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి విశ్వరూప్ తదితరులు

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం


మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్‌వి.సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన కొత్తపేట కోర్టు వారి ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీస్ కమిటి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. గురువారం కళాశాలలో జరిగిన సదస్సులో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహాలు చేసుకొనే వారికి చేసే వారికి పడే శిక్షల గురించి లీగల్ అడ్వకేట్స్ వివరిం చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు అల్లూరు భాస్కర్ రావు, డి.బాలప్రతాప్, వై. ఆది నారాయణ, కాకర రాజారావు, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

మండపేట, కపిలేశ్వరపురం మండలంలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 25వ వార్డులో మేడిశెట్టి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను, కేదార్లంక గ్రామంలో పల్లి చిట్టియ్య, పల్లి జాను, కొమ్మన రామస్వామి, తోటకురు సుబ్బయ్య, గంటి మాణిక్యాంబ, గంటి నారాయణరావు, పేప కాయల జానికియ్య, యర్రంశెట్టి నాగయ్య, నక్క సూర్య కాంతం కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ వేగుళ్ళ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంఎల్‌ఎ వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు, ఉన్నారు.

కార్టూ'నిజం'



జాబ్ కార్డు ఉన్న వారికి పనులు కల్పించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ వంద రోజులు పనులు కల్పించాలని ఆయా గ్రామాల సర్పం చులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మిలు అన్నారు. గురువారం అంగర, పడమర ఖండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు వి.కోటేశ్వరరావు, టి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఉపాధి హామీ గ్రామ సభల్లో 2026 -2027 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన పనుల వివరాలను ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు బోణం శ్రీరాములు, నేల సునీత వీరమణిలు గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ ఎం.రంజిత్ సింగ్ మాట్లా డుతూ ఉపాధి హామీ చట్టంలో జాబ్‌కార్డు కలిగిన ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ ఫీల్డ్‌అసిస్టెంట్ లాగిన్‌లో తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసుకునే రైతులకు జాబ్‌కార్డ్ ఉంటేనే ఉపాధిహామీ చట్టం వర్తిస్తుందన్నారు. అనంతరం అంగర గ్రామంలో 75 పనులను, పడమర ఖండ్రిక గ్రామములో 73 పనులను గుర్తించినట్లు ఈ పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎపిఒ రంజిత్ సింగ్ తెలిపారు. గ్రామసభల్లో వైస్ ప్రెసిడెంట్ యర్రా వీరన్న బాబు, ఎం.గంగరాజు, చోడే సుబ్రహ్మణ్యం, గుండారపు వీరబ్రహ్మం, అడ్డాల శ్రీనివాస్, తిరునాతి వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి తంబయ్య, జెఇ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు బి.శ్రీరాములు, ఎస్.సునీత వీరమణి, మేట్లు, ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.



పనులను వివరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ సునీత వీరమణి

లొల్లను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీని ఆదర్శంగా తీసుకోవాలి కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర పురస్కారాన్ని అందుకున్న లొల్ల సర్పంచ్ కాయ జగన్నాథంను, కార్యదర్శి కృష్ణమాచార్యులను ఆయన అభినందించారు లొల్ల పంచాయతీ వద్ద గురువారం ఏర్పాటు చేసిన అభినంద సభకు ఎంఎల్‌ఎ ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ కార్యదర్శి మరియు శానిటేషన్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. పరిశుభ్రత మరియు శానిటేషన్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒకు సూచిం చానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి రూ.10లక్షల ప్రత్యేక గ్రాంట్ ను మంజూరు చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ తెలి పారు. గ్రామస్థులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి తాము కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.



సర్పంచ్ , కార్యదర్శి, శానిటేషన్ సిబ్బందిని సన్మానించిన ఎంఎల్‌ఎ

బాణసంచా తయారీ, విక్రయాల తనిఖీ

కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న బాణాసంచా తయారీ యూనిట్లు, హోల్‌సేల్ విక్రయ కేంద్రాలకు లైసెన్సులు, అనుమతులు భద్రత రక్షణ ప్రమాణాలు అంశాలలో మూడు రోజులపాటు పర్యవేక్షణ బృందాలు వెళ్లి తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ మహేష్ కుమార్ ఆర్డిఒలు, డిఎస్‌పిలు, తహశీల్దార్లు, అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారులు లేబర్ డిపార్ట్మెంట్ కార్మిక బృందాలు ఏర్పాటు చేసి బాణసంచా తయారీ యూనిట్లు, హోల్‌సేల్ దుకాణాలను సం దర్శించి మూడు అన్ని అంశాలలో భద్రత రక్షణ అనుమతులు గుర్తింపు పొందిన కార్మికులు పనిచే స్తున్నది లేనిది పరిశీలన చేయాలని ఆదేశించారు. బుధవారం జిల్లాలో జరిగిన అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా గురువారం నుంచి ఈ మూడు రోజుల పాటు తనిఖీలు నిమిత్తం తయారీ యూనిట్లను హోల్‌సేల్ వ్యాపారాలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా బాణసంచా తయారీ యూనిట్లు 18 వరకు ఉన్నాయని, అదేవిధంగా హోల్‌సేల్ డీలర్లు 19 మంది వరకు ఉన్నారని ఆయన తెలిపారు జిల్లా ఫైర్‌ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వీరి ఆధ్వ ర్యంలో నియమింపబడ్డ తనిఖీ బృందాలు 18 తయారీయూనిట్లను, 19 హోల్‌సేల్ కేంద్రాలను మొత్తం 37 యూనిట్లను సేఫ్టీనామ్స్ పాటించినది, అదే విధంగా లైసెన్సులు అనుమతులు పొందినది లేనిది పరిశీలించి ప్రతి పాయింటు నమోదు చేస్తూ తయారీ యూనిట్లకు విడిగా హోల్‌సేల్ యూనిట్లకు వేరే విధంగా రూపొందించిన ప్రోఫార్మాలో వివరాలు నింపి శనివారం సాయంత్రానికి కలెక్టరేట్‌కు అం దించాలన్నారు. ఆవాసాలకు దూరంగా నిబంధనల మేరకు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని మైనర్ ఉద్యోగులను పెట్టుకుంటే వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. బాణసంచా తయారీలో ప్రమాదకర ఉపయోగించే రసాయనాలు కారణంగా హానికరమైన, పెద్ద శబ్దాలు కాలుష్యాలు వ్యాపించే మెటీరియల్ వినియోగిస్తున్న అంశాలపై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పర్య వేక్షించి నిబంధనల ఉల్లంఘన చినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా బాణ సంచా తయారీలో నిర్దేశిత నిష్పత్తిలో రసాయనాలు వాడుతున్నది లేనిది పరిశీలించాలన్నారు. ప్రతి యూనిట్ ప్రామాణిక కండిషన్ భద్రతా రక్షణ చర్యలు కొరకు తీసుకుంటున్న చర్యలను నిశితంగా పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి యూనిట్ వద్ద అగ్నిమాపక నిబంధనల ప్రకారం ప్రవేశం బయట మార్గాలు ఉన్నాయో లేదో పరిశీలించి మాక్‌డ్రిల్ మాదిరిగా నిర్వాహకులకు కార్మికులకు భద్రతా ప్రమాణాలు పట్ల అవగాహన కల్పించాల న్నారు. ప్రతి యూనిట్లో శిక్షణ పొందిన కార్మికులు ఇతర కార్మి కుల వివరాలను ఈ శ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. స్కిల్లింగ్ వర్కర్స్ సర్టిఫికెట్లను పరిశీలించాలన్నారు. ఈనెల 20న దీపావళి పండుగ పుర స్కరించుకొని ఎంతమంది వర్తకులు షాపులు నిర్వ హిస్తారో వారం రోజులు ముందుగానే తెలుసుకొని షాపుల నిర్వహణ కొరకు స్థలాలను ఎంపిక చేసి విక్రయాల కొరకు తాత్కా లిక లైసెన్సులను అంద జేయాలన్నారు. విక్రయ సమూహాల వద్ద భద్రతా చార్యులను అగ్నిమాపక పోలీస్ సిబ్బంది గత అను భవాలను దృష్టిలో ఉంచు కొని భద్రత రక్షణ పట్ల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా తయారీ యూనిట్ల వద్ద 10-15 కేజీల సామగ్రి తయారైన వెంటనే వేరే చోటుకు తరలించి భద్రపరిచే చర్యలను తీసుకునేలా అవగాహన కల్పించా లన్నారు. నూటికి నూరు శాతం భద్రతా ప్రమా ణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాల న్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య దూరం 3 మీటర్లు ఉండాలని ఎదురుగా ఎటువంటి దుకా ణాలు నిర్మించరాదని ఎల్‌ఏప్ మాదిరిగా దుకాణాలు నిర్వహించాలన్నారు. ప్రతి బాణసంచా తయారీ కేంద్రంలో అనుమతి లైసెన్స్ ఉండాలన్నారు 18 ఏళ్లకు దిగువ ఉన్న పిల్లలను తయారీ పనుల్లో నియ్యోగించరాదన్నారు.గోదాముల్లో కనీస భద్రతా ప్రమాణాలు ఇసుక, నీరు, అగ్ని నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా విస్తరణ తగ్గించాలని, రసాయనాల నిల్వ, వాడకానికి కఠిన నియంత్రణలు అమలు చేయాలన్నారు. కార్మికులకు బీమా సౌకర్యంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది శిక్షణ పొందించి లేనిది పర్యవేక్షణ చాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖ అధికారులు తయారీ, నిల్వ కేంద్రాలను తనిఖీలు నిర్వ హించాలన్నారు.లైసెన్సు వివరాలు, రెన్యువల్ సమాచారం పరిశీలించాల న్నారు.రసాయనాల నిల్వ, అగ్నిప్రమాద చర్యలు, కార్మికుల భద్రత ప్రమా ణాలు గమనించాలన్నారు. నివాస గృహాల్లో అక్రమంగా నిల్వ ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తీసుకోవాల న్నారు.షాపుల్లో, తయారీ కేంద్రాల్లో బాణసంచా సామగ్రి, అగ్ని నియంత్రణ పరికరాలను తనిఖీ చేయాల న్నారు. ప్రమాద నివారణ పరికరాలకు నిర్వహణ, తనిఖీలు చేయాలన్నారు. రసాయ నాల వాడకాన్ని గరిష్ట పరిమితి పాటించేలా చూడాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ చర్యలు తనిఖీలు దీపావళి సమయంలో ప్రమాదాల నివారణకు కీలకంగా నిలుస్తాయ న్నారు. అన్ని శాఖల అధికారులు, నిర్లక్ష్యం లేకుండా సమగ్రంగా తని ఖీలు చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

నేరాలు ఘోరాలు

కాల్వలో గుర్తుతెలియ మృతదేహం

ప్రజాశక్తి - పెరవలి

నిడదవోలు -నర్సాపురం మెయిన్ కెనాల్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పెరవలి లాకుల వద్దకు కొట్టుకు వచ్చింది. మృతుని వయసు సుమారు 45 ఏళ్ల ఉంటుందని, ఎవరైనా మిస్సింగ్ కేసు ఉంటే 9440796642కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

బాణసంచా సీజ్, వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వ చేసిన ఒక ఇంటిపై పోలీసులు దాడి చేసి సీజ్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి రాజుపాలెం జగతా వారిపాలెంలో జగతా వెంకట దుర్గా కుమార స్వామి ఇంట్లో అక్రమంగా బాణసంచా నిల్వ చేసినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో గురువారం ఎస్ఐ జ్వాలా సాగర్ సిబ్బందితో కలిసి ఇంటిపై దాడి చేసి సోదాలు నిర్వహించారు.ఈ దాడిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రూ.30 వేల ల విలువైన బాణాసంచాను సీజ్ చేసి కుమార స్వామి ని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సంపద తయారీ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - కరప

మండలంలోని అరట్లకట్టలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపిడిఒ సలాది వెంకటశ్రీనివాసరావు పరిశీలించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంజీహీరాలాల్, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - యానాం

జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్సు సంబరాలకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి పంపన ప్రవీణ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా పర్యావరణ కమిటీ కన్వీనర్ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 35 సంవత్సరాలుగా విద్యార్థుల్లో సైన్స్, చదువు పట్ల అసక్తి, శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుటకు కృషి చేస్తుందన్నారు. చెకుముకి సైన్సు మాసపత్రికను నడుపుతుందన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు స్థాయిల్లో చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహిస్తుందని తెలిపారు. యానాం కమిటీ అధ్యక్షులు ఆనాల వీర భద్రరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18, బ్లాక్ లెవెల్ నవంబర్ 1, జిల్లా స్థాయిలో నవంబర్ 23, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. గౌరవాధ్యక్షులు దాట్ల దేవదానంరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెసల జయరామయ్య, కాశి కరుణ, శాస్త్రి, యానాం కార్యకర్త టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాల పేటలో బుధవారం జరిగిన చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌పి వరదరాజన్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కనకాలపేటలో పాత స్కై విజన్ రోడ్ లో బుధవారం ఉదయం కిల్లి షాప్ నిర్వహిస్తున్న నల్ల శేషరత్నకుమారి మెడలో నుంచి రచ్చవారిపల్లి సుభాష్ చంద్రబోస్ అనే వ్యక్తి బంగారపు శతమానాలతో ఉన్న నల్లపూసల తాడును బలవంతంగా లాగి పట్టుకుని పారిపోయాడు. దీనిపై వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐలు పునీత్‌రాజ్, కట్టా సుబ్బరాజు ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేయడంతోపాటు, 38 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని త్వరితగతిన అరెస్టు చేసిన పోలీసులను ఆయన అభినందించారు.

10, 11 తేదీల్లో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

జిఎస్‌టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై ఈ నెల 10, 11 తేదీల్లో ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురం ఎంపిపి పాఠశాలలో నిర్వహించే ఈ ఎగ్జిబిషన్‌లో వ్యాపార సంస్థల ఆధ్వర్యంలో వివిధ రకాల వస్తువుల విక్రయాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనను ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభిస్తారని తెలిపారు.

నేటి నుంచి ఉపాధి గ్రామసభలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండల పరిధిలోని శుక్రవారం నుంచి ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సాలేట్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పనులు గుర్తించి ప్రతిపాదించిన పనులను ఆయా గ్రామసభలో ఆమోదించనున్నట్లు తెలిపారు. ఈనెల 30 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. ఆయా గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు, సచివాలయం, ఉపాధి హామీ చట్టం సిబ్బంది, కూలీలు పాల్గొంటారని తెలిపారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - తుని

పరిశ్రమల రసాయనిక వ్యర్థాల వల్ల సముద్ర సంపదకు ముప్పు ఏర్పడి గంగపుత్రుల జీవనాధారం ప్రశ్నార్ధకంగా మారిందని, ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎల్‌ఎ యనమల దివ్య కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను కాకినాడలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తొండంగి తీరప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సగటున రోజుకు 2 వేల కుటుంబాలు సముద్రంలో ఉన్న చేపల వేట పైనే ఆధా రపడి జీవిస్తున్నారని అన్నారు. పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి వదిలేయడం వలన మత్స్య సంపద తగ్గిపోయి మత్స్య కారులు జీవనోపాధిని కోల్పోతున్నారని తెలిపారు. మత్స్య కారుల కుటుంబాలను ఆదుకోవల్సిన అవసరం ఉందని ఆమె కోరారు.

ఇసుక రీచ్‌పై సీతానగరంలో గ్రామసభ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని గోదావరి నది పరిధిలో ప్రతిపాదిత సీతానగరం ఐదో బ్లాక్ డి-కాస్టింగ్ ఇసుక రీచ్‌పై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించినట్లు ఆర్‌డిఒ ఆర్.కృష్ణ నాయక్ తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో రెవెన్యూ, మైన్స్ శాఖల పర్యవేక్షణలో ఈ సభ నిర్వహించారు. ఇసుక తవ్వకాలకు అనుమతి కోరుతూ చేపట్టిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. సభలో ప్రాజెక్టు వివరాలను ప్రజలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు, నీటి వినియోగ పరిమితులు, స్థానిక ఉపాధి అవకాశాలు, ఇసుక తవ్వకాలకు సంబంధించిన సాంకేతిక అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ఆర్.కృష్ణ నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకొని తుది నివేదికను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,45,000 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకం చేపట్టడానికి అనుమతి కోరుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.శ్రీనివాస్, ఇఇ శ్రీనివాసరావు, మైన్స్ ఎడి డి.ఫణి భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్యూర్ ఇవి బైక్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

భారతదేశంలోని అగ్రగామి ఎలక్ట్రిక్ టూ-వీలర్ తయారీదారులలో ఒకటైన ప్యూర్ , తన తాజా షోరూమ్‌ను అమలాపురంలో ఘనంగా ప్రారంభించినట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురం స్థానిక పేరూరు వై.జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ప్యూర్ ఇవి షోరూమ్‌లో అన్ని రకాల మోడల్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్యూర్ ఇవి యొక్క పూర్తి శ్రేణి ఎలక్ట్రిక్ టూ-వీలర్లను ప్రదర్శించనున్నారు. వీటిలో ప్రజాదరణ పొందిన ఈ ప్లూటో 7జీ మాక్స్ అండ్ ఈ ట్రస్ట్ ఎక్స్ మోడళ్లు ఉన్నాయి. ప్యూర్ ఇవి అమలాపురం ప్రజలకు అత్యుత్తమ ఎలక్ట్రిక్ రైడింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా మండలంలోని వెలగదుర్రులో తడి, పొడి చెత్త సేకరణ ప్రాంతాన్ని గురువారం పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందజేసినట్లు మండల పారిశుధ్య సమన్వయకర్త కత్తుల ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించి, పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో ప్రతి గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒడిఎఫ్ దిశగా ప్రతి ఒక్కరూ వారి మరుగుదొడ్లను వినియోగించాలన్నారు.

జక్కంపూడికి ఘన నివాళి

ప్రజాశక్తి - సీతానగరం

మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మదర్ థెరిసా సెంటర్‌లో పెద్దపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నాయ కులు పెందుర్తి దేవదాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామ్మోహనరావు చిత్ర ప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పం పిణీ చేశారు. వలవల వెంకట రాజా, ద్వారంపూడి రామకృష్ణ, ఈతా వీరన్న పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాయవరం బాణాసంచి తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతుల కుటుం బాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు పితాని బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండపేట నియోజ కవర్గం రాయవరం మండలం కొమరిపాలెం గ్రామం లోని బాణసంచా తయారీ కేంద్రంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటన పట్ల బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించాలని కోరారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు.

కాన్షీరామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

బిఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరామ్ వర్ధంతిని గురువారం మండలంలో నిర్వహించారు. ఉప్పలగుప్తంలో అంబేద్కర్ విగ్రహానికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్‌పి ఇన్ ఛార్జ్ పొలమూరి మోహన్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో కాన్షీరామ్ భారతదేశంలో దళితులకు రాజ్యాధికార ఫలాలను అందించిన మహా మేధావి అన్నారు. అలాగే ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో అమలాపురం నియోజకవర్గ బి ఎస్ పి అధ్యక్షులు పెయ్యల ప్రతాప్, నాయకులు జెఎస్‌డి రాజు, వడ్డి వీరస్వామి తదితరులు పాల్గొని కాన్షీరామ్ ఆశయ సాధనకు కషి చేయాలని కోరారు. **ముమ్మిడివరం:** అంబేద్కర్ ఆశయ సాధనకు ఉద్యోగాన్ని, కుటుంబాన్ని త్యాగం చేసిన వ్యక్తి కాన్షిరాం అని ముమ్మిడివరం నియోజకవర్గ బిఎస్‌పి నాయకులు కొనియాడారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో గురువారం పార్టీ పట్టణ కన్వీనర్ పందిరి శ్రీనివాస్ ఆధ్యర్యంలో కాన్షీ రాం 19వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జ్ వాకపల్లి బీమారావు, బడుగు భీమేశ్వరరావు, కుసుమ శ్రీనివాస్, పరమట వెంకట్ శ్రీను, దాసరి శ్రీనివాస్, నల్లా నాగేశ్వరరావు, గోడా వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల జిల్లాస్థాయి స్వచ్ఛత అవార్డు స్వీకరించిన మండలంలోని జొన్నాడకి చెందిన 184 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ గెద్దాడ ఆదిలక్ష్మిని, హెల్పర్ పద్మావతిని స్థానిక అంగన్వాడి కేంద్రం వద్ద గురువారం తోటి ఉద్యోగస్తులు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల మండల అధ్యక్షులు యు.సుశీల, సెక్టర్ లీడర్లు వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, మెర్సి, తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి - అమలాపురం

కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా కోకో, అరటి, మిరియం వంటి బహుళ పంటల సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని ఆర్జించేలా ఫుడ్‌ప్రాసెసింగ్ విభాగం అన్నివిధాల రైతాంగానికి సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. అంతర పంటల సాగు రైతులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు కోకో సాగులో మోడ్రన్ ప్రాక్టీస్ ఇన్ పోస్ట్ హార్వెస్టింగ్ మేనేజ్మెంట్‌పై ఒకరోజు వర్క్‌షాప్‌ను రైతులతో నిర్వహించారు.

జర్నలిస్ట్ అప్పారావు మృతికి సంతాపం

ప్రజాశక్తి - అమలాపురం

సీనియర్ జర్నలిస్ట్ అడపా అప్పారావు మృతి పట్ల అమలాపురం జర్నలిస్టులు ప్రగాఢ సంతాపం తెలిపారు. గడియార స్తంభం సెంటర్ లో గురువారం అప్పారావు చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు కొర్లపాటి ప్రదీప్‌కుమార్, సీనియర్ జర్నలిస్టులు సుంకర ప్రసాద్, కాకిలేటి సూరిబాబు, నిమ్మకాయల సతీష్, ఉండ్రు ప్రసాద్, మద్దింశెట్టి త్రిమూర్తులు, మహ్మద్ బషీర్, అరిగెల రుద్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపేట

జిల్లా ఎస్‌పి రాహుల్ మీనా గురువారం కొత్తపేట మండలం పరిధిలోని బాణసంచా తయారు కేంద్రాలు మరియు అమ్మకపు కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కేంద్రాల వద్ద పాటించాల్సిన భద్రతా జాగ్రత్తలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్‌పి రాహుల్ మీనా బాణాసంచా కేంద్రాల యజమానులకు పలు ముఖ్యమైన సలహాలు, సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు.అగ్నిమాపక రక్షణ పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌పి తెలిపారు. ఇసుక మరియు నీటిని తగినంతగా అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద నిఘా కోసం సిసిటివిలను ఏర్పాటు చేయాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు మైనర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పనిలోకి తీసుకోరాదన్నారు. కేంద్రాల పరిసరాలలో సిగరెట్లు, ధూమపానాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. మండే గుణం కలిగిన వస్తువుల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి యజమానులకు తగిన సూచనలు అందజేస్తూ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్‌బి సిఐ పుల్లారావు, కొత్తపేట ఎస్ఐ.సురేంద్ర పాల్గొన్నారు.

టిడిపి ఇన్‌ఛార్జి పదవి దళితులకు కేటాయించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

రిజర్వుడు నియోజకవర్గమైన పి.గన్నవరం టిడిపి ఇన్‌ఛార్జి పదవి స్థానిక ఎస్‌సి సామాజిక వర్గానికి వర్గానికి కేటాయించాలని టిడిపి ఎస్‌సి విభాగం సమావేశం తీర్మానించింది. కూటమి పొత్తులో భాగంగా జనసేన ఎంఎల్‌ఎ గెలుపొందడంతో టిడిపికి పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి లేకపోవడంతో టిడిపి శ్రేణులు అవస్థలు పడుతున్నారని సమావేశంలో నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబాజీపేట కన్యకాపరమేశ్వరీ ఆలయ సమీపంలో గురువారం జరిగిన సమావేశంలో సుమారు ఐదు వందల మంది ఎస్‌సి నాయకులు, కార్యకర్తలు హాజరై టిడిపి ఇన్‌ఛార్జ్ పదవిని స్థానిక టిడిపి పార్టీకి సంబందించి 68 గ్రామాల పరిధిలో ఉన్న వారికి మాత్రమే కేటాయించాని సమావేశాని కి హాజరైన కార్యకర్తలు నిందించారు. మేమంతా స్థానిక ఎస్‌సి నాయకుడికి పార్టీ ఇన్‌చార్జి ఇవ్వమని అధినాయకత్వానికి మా ఆకాంక్షను తెలుపుతున్నామని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో రాష్ట్ర టిడిపి హెచ్‌ఆర్‌డి సభ్యుడు నేదునూరి వీర్రాజు, రాష్ట్ర టియన్‌యస్‌ఎఫ్ కార్యదర్శి నక్కా సునీల్ రాజు, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శులు చిన్నం బాల విజయరావు, పెదపూడి శ్రీనివాస్, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, గెల్లా అశోక్, సర్పంచ్‌లు కాకర బాబ్జీ, జల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న టిడిపి ఎస్‌సి శ్రేణులు

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

(మైనర్లు గౌడుగుల తనవ్‌కృష్ణ, వయస్సు 12 సం॥లు, గౌడుగుల వేదిత, వయస్సు 3 సం॥ కొరకు)

G.W.O.P. No. 93/2025

Between:

గౌడుగుల కిరణ్‌మయి, గౌడుగుల సత్యవతి -పిటీషనర్స్

AND

Nil -రెస్పాండెంట్స్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులు, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వాస్తవ్యులు గౌడుగుల భద్రం గారి కుమారుడు గౌడుగుల వీర వెంకట సత్యనారాయణ ఆస్తులు అవి ఉన్నవి. వారు ది. 29-12-2022వ తేదీన Intestate గా కాలం చేసియున్నారు. వారికి, తల్లి గౌడుగుల సత్యవతి, భార్య గౌడుగుల కిరణ్‌మయి, మైనర్లు అయిన గౌడుగుల తనవకృష్ణ, గౌడుగుల వేదిత వారసులు అయి వున్నారు. గౌడుగుల వీర వెంకట సత్యనారాయణ గారి మరణానంతరం ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలో వారి తల్లి, సత్యవతి గారికి, భార్య కిరణ్‌మయి గారికి, మైనరు పిల్లలు తనవకృష్ణ, వేదిత గార్లకు ఒకొక్కక్కరికి 1/4 వంతు చొప్పున Undivided, Unspecified కలదు. వారి జీవిత కాలంలో ఈ దిగువ బి-షెడ్యూలు ఆస్తిని రాజమహేంద్రవరం గాంధీపురంలో గల HDFC Bank నందు రుణము ద్వారా క్రియం పొందియున్నారు. సదరు ఈ దిగువ ఎ, బి-షెడ్యూలు ఆస్తులను విక్రయించిన సొమ్ముతో బ్యాంకు రుణము తీర్చివేసి, మిగిలిన సొమ్ములో మైనర్లుకు ఒక్కొక్కరికి గల 1/4 వంతు క్రియ ధనమును కోర్టు వారు సూచించిన ప్రకారము ఏదైన ఒక్క బ్యాంకులో డిపాజిట్ చేయు నిమిత్తము సదరు గార్డియన్ ఒ.పి. దఖలు చేసియున్నారు. సదరు కేసు ది. 29-10-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున ఈ విషయంలో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరం ఉన్నచో **ది. 29-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో న్యాయవాది ద్వారా గాని, స్వయంగా గాని అభ్యంతరం తెలుపవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

మైనర్లు యొక్క ఆస్తి వివరములు

'ఎ' షెడ్యూలు:

An extent of 111.11 Sq.yards, along with Building therein bearing Door No: 104-3-37 out of 222.22 Sq.yards in R.S.No:21/17, 21/13, 21/18 in Plot No:15, in L.P.No:23/2012 R Approved by DTCP CSR City Singapore out of Ac. 4.64 cents in total Ac. 4.69 cents i.e. 1) a Total extent of Ac. 0.83 cents in R.S.No:21/17, 2)a total extent of Ac. 1.00 cents in R.S.No:21/13, 3) a total extent of Ac. 0.67 cents in R.S.No:21/18, in total Ac. 2.50 cents and Ac. 1.73 cents (After leaving Ac. 0.02 cents towards Punta) in total extent of Ac. 1.75 cents in R.S.No:30/3 and a total extent of Ac. 0.46 cents in R.S.No:30/4 in total Ac. 2.19 cents, in five Survey numbers Ac. 4.96 cents, Morampudi Village, Hukumpeta Panchayath, Rajahmundry Rural, Kadiyam S.R.O. Jurisdiction, East Godavari District at present Rajahmahendravaram District bounded by:-

EAST: 40 ft., Plot No:30. **SOUTH:-** 20 ft., Plot No:16, **WEST:-** 40 ft., Joint Compound Wall between this property and remaining Daba House of Vendor namely Patchala Subrahmanyam in this plot. **NORTH:-** 25 ft., : 40 Ft Wide Road.

Within the above boundaries an extent of 111.11 sq. yards along with Daba House therein with Bore, Motor, water, ways and other easementary rights.

'బి' షెడ్యూలు:

An extent of 65.44 Sq.yards, or 54.71 Sq.mtrs, which is undivided and unspecified share out of 474.13 Sq.yards after leaving 26.87 Sq.yards for Road purpose to Rajahmahendravaram Municipal Corporation, out of 501 Sq.yards in Layout Plot No:15, in R.S.No:210, in Sri Venkateswara Nagar Area, Rajahmahendravaram, Rajahmahendravaram Municipal Corporation area, Rajahmahendravaram S.R.O. jurisdiction, East Godavari District at District bounded by:-

EAST:- 49 Ft. - Layout Road. **SOUTH:-** 87.1 Ft - Plot No:18. **WEST** :- 49 Ft - Plot no:16. **NORTH:-** 87.1 Ft: 12 Ft Wide Road.

Within the above boundaries an extent of 65.44 sq. yards which is undivided and unspecified share out of 417.13 Sq.yards and other easementary rights. B-Schedule Flat Flat No:B1 in first Floor, in the Apartment consisting of Stilt + Ground + First + Second + Third in Royal Elegant Apartment within the following boundaries.

EAST: Stair Case, Corridor, Lift and Flat No:B2. **SOUTH:** Open to Sky. **WEST:** Open to Sky. **NORTH:** Open to Sky.

Within the B-schedule for flat 1600 Sq.ft (including balconies and common areas) Doors, Windows, Rafters, Wardrobes, common easement rights, car parking, and undivided share in stair case, lift generator, parking and other easement rights.

రాజమండ్రి
ది. 09-10-2025

ఎం.నరసింహారావు
ఎం.వి.నాగలింగేశ్వరరావు
అడ్వకేట్స్, రాజమండ్రి

పలుచోట్ల జిఎస్‌టిపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల సిహెచ్‌సిలు, పిహెచ్‌సిల్లో గురువారం సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వివరాలు ఇవి...

రామచంద్రపురం: పట్టణంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిఎస్‌టిపై అవగాహనా కార్యక్రమం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బివివి.సత్యనారాయణ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రంలో, విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రయివేటు హాస్పిటల్ జిల్లా వ్యాప్తంగా 412 జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని, మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి రేటు తగ్గించడం వలన ప్రజలకు కొంత నగదు సేవ్ అవుతుందని, ఆరోగ్య సంరక్షణ మరింత సుల భంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ జిఎస్‌టి తగ్గింపులను ఉపయోగించుకుని ప్రజలు ఆరోగ్య సంరక్షణ పొందాలని తెలిపారు. తదుపరి మోడరన్ వీధి వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరబాబు, డాక్టర్ డి.హేమ సుధీర్, డివిజనల్ సూపర్వైజర్ జి.కమల్ శేషు, సూపర్‌వైజర్ బి.మరి యమ్మ, మెడికల్ షాప్ యజమానులు, ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ఆరోగ్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. డాక్టర్ పిఎన్‌ఎస్‌డి.రత్న కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ వాసాకోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, ఇన్సూరెన్స్ ఎజెంట్ లీలా విజయ, హెచ్‌వి టి.మేరీ మణి తదితరులు, పాల్గొన్నారు. **అంబాజీపేట**: వైద్య పరికరాలు, మందులపై జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాస్ అన్నారు. ముక్కామల పిహెచ్‌సి వద్ద వైద్యాధికారిణి డాక్టర్ టి.దివ్య శ్రీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి, వైద్యులు డాక్టర్ ప్రనుత్, డాక్టర్ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు. పుల్లేటికుర్రు హైస్కూలులో సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మిలు స్వస్తి నారీ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిహెచ్‌ఒ రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పి, ఎంపిహెచ్‌ఎ, ఎఎన్‌ఎమ్ లు,ఆశావర్కర్ లు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి తగ్గింపుతో ఉద్యోగులకు ప్రజలకు వ్యాపార వర్గాలకు ఊరట లభిస్తుందని ఉప్పలగుప్తం పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు చిక్కం పెదబాబు, యర్రంశెట్టి రామచంద్రరావు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, తహశీల్దార్ విఎస్ దివాకర్, ఎంపిడిఒ డి.కృష్ణ, సిహెచ్‌ఒ ఎం.విజయలక్ష్మి, హెచ్‌ఎస్ జి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి తగ్గింపుతో ఉద్యోగులకు ప్రజలకు వ్యాపార వర్గాలకు ఊరట లభిస్తుందని ఉప్పలగుప్తం పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు చిక్కం పెదబాబు, యర్రంశెట్టి రామచంద్రరావు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, తహశీల్దార్ విఎస్ దివాకర్, ఎంపిడిఒ డి.కృష్ణ, సిహెచ్‌ఒ ఎం.విజయలక్ష్మి, హెచ్‌ఎస్ జి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండల పరిధి ఈతకోటలో జిఎస్‌టిపై అధికారులు అవగాహన కల్పించారు. గురువారం విలేజ్ హెల్త్ క్లినిక్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర వద్ద పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణశర్మ అధ్యక్షతనతో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఎమ్.శ్రీనివాసరావు, సచివాలయ సెక్రటరీ గుత్తుల అమతవర్షిణి, వెల్ఫేర్ అసిస్టెంట్లు పడాల రాము తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** అమలాపురం మండలం బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ పెనుమాల సునీత ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య అధికారి డా. భరతలక్ష్మి, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అమత, డాక్టర్ స్నేహ తదితరులు పాల్గొన్నారు.



ముక్కామలలో అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL CIVIL JUDGE(JUNIOR DIVISION), PEDDAPURAM

O.S.204/2019

Between:-

Jeenu Manikyalarao (died) and two Others ...Plaintiffs

Vs

Neelam Suryakala ...Deffendant

PUBLICATION FILED BY THE PLAINTIFF

Take notice that the deceased 1st Plaintiff Jeenu Manikyalarao filed the suit under reference against the Defendant **Neelam Suryakala, W/o.Satyanarayana Murthy, Aged 51 years, House wife, D.No.27-3-71/3, Official Colony, for Road No.1, Gajuwaka, Gajuwaka J.C.J.Limits** recovery of amount due under suit Promissory Note and the said suit stands posted to 06-11-2025 for appearance of defendant. Hence the defendant **Neelam Suryakala** is hereby directed to appear before the Court of Additional Civil Judge (Junior Division) Peddapuram on **06-11-2025** and in default of her appearance on the day afore mentioned, the suit will be heard and determined ex-parte.

DARA SRINIVAS
Advocate
Subash Street
Jaggampeta
Cell.9848222455